విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 24, జూలై 2023

సీపీఐ మండల జనరల్ బాడి సమావేశం

విశాలాంధ్ర - పుట్లూరు : చింతకుంట గ్రామంలోని ఆర్డిటి స్కూల్‌లో ఉదయం 11 గంటలకి మండల కార్యదర్శి పెద్దయ్య అధ్యక్షతన జనరల్ బాడి సమావేశం జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాలెం నారాయణ స్వామి, నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామిలు హాజరై మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం నియంత పరిపాలన కొనసాగిస్తూ మణిపూర్లో రిజర్వేషన్ విషయంలో రెండు తెగల మధ్య అగాతం సృష్టించి రాజకీయ లబ్ధి కోసం ఒక వర్గానికి చెందిన మహిళలను అమానుషంగా నగ్నంగా బజార్లలో తిప్పుతూ వారిని మానభంగం చేసి వారికి అడ్డం వచ్చిన వారిని అత్యంత దారుణంగా చంపి ఈ వార్తను బయట ప్రపంచానికి తెలియకుండా ఇంటర్నెట్ నిలిపివేయడం జరిగింది. అలాగే కర్ణాటకలోని తుంగభద్ర ఎగవన అప్రభద్ర ప్రాజెక్టు నిర్మిస్తూ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం జరుగుతున్నదని ఆ ప్రాజెక్టు వల్ల రాయలసీమ జిల్లాలన్నీ తాగు నీరు,సాగునీరు లేక తీవ్ర సంక్షోభంలో పడిపోతాయని అలాగే రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని ప్రతి నిరుపేదకు సాగు భూమి ఇవ్వాలని మండలంలో చింతకుంట గ్రామం నందు సర్వేనెంబర్ ఒకటి ప్రభుత్వ భూమి నందు పది సంవత్సరాల క్రితం రాష్ట్ర సిపిఐ పార్టీ కార్యదర్శి కె.రామకృష్ణ మాజీ ఎమ్మెల్యే నాయకత్వంలో భూ పోరాటం చేసి భూములేని నిరుపేదలకి భూములు పంచడం జరిగినదని అప్పటినుంచి ఇప్పటివరకు ఆ రైతులు వివిధ పంటలు పండిస్తూ సాగు

చేసుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిదవ విడత అసైన్మెంట్ కమిటీలో సాగులో ఉన్న వారందరికీ ఆన్లైన్ చేసి పట్టా పాస్ బుక్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పెద్దిరాజు,డి హెచ్పిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు, రమేష్,పెద్దన్న,మహిళా సమైక్య అధ్యక్ష కార్యదర్శులు లలితమ్మ,శాంత కుమారి,చేతి వృత్తిదారుల మండల అధ్యక్షులు ఓబుళపతి, శాఖ కార్యదర్శిలు నాగరాజు,రామాంజనేయులు,బాలు, ఆంజనేయులు రామ్మోహన్,నారాయణ, లక్ష్మీనారాయణమ్మ,సూరి,కృష్ణయ్య,బాలప్ప,ధనంజి,ప్రసాద్,పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా లింగమయ్య ఎన్నిక పట్ల హర్షం

విశాలాంధ్ర - యాడికి : ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సి.లింగమయ్య ఎన్నిక పట్ల పెద్దవడుగూరు రజక సంఘ నాయకులు పెద్దక్క,రంగమ్మ, సరస్వతి,ఈరమ్మ,మల్లికార్జున

కుల్లాయి రామాంజనేయులు, సుంకన్న, పావన్న, నాగేంద్ర, శంకర,రంగనాయకులు, పుల్లయ్య, సుంకప్ప, సూర్యనారాయణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సదస్సు ల్లో రాష్ట్ర కమిటీని ఎన్నిక చేయడం పట్ల వారు మాట్లాడుతూ రజకుల కోసం నిరంత రం పోరాడుతూ వారికి సేవ కోసం పోరాడే వ్యక్తికి ఇవ్వడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. రజకులకు ఏ సమ స్య వచ్చిన ముందున్న వ్యక్తిని రాష్ట్రం లో సమర్థవంతమైననాయకుడుగా ఆయన సేవలు గుర్తించడం ఎంతో సంతోషదగ్గ విషయం అన్నారు. లింగమయ్యకు దేవుడు మరింత మందికి రజకుల కోసం సేవ చేయడానికి మరింత శక్తి ఇచ్చి జాతీయ స్థాయిలో పేరు రావాలని వారు దేవుని వేడుకున్నారు. రాజకీయంగా అవకాశం ఇస్తే పేదలకు సేవ చేసే అవకాశం ఉందన్నారు.

చినుకు పడితే పల్లెలు చిత్తడే చిత్తడి

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : చినుకు పడితే బురదమయంగా మారడ

ంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజుల కురిసిన చిరు జల్లులు కురుస్తున్న వర్షాలకు, దర్గా హెరాన్నూరు, చంద్రగిరి, సిద్ధరాంపురం తదితర గ్రామాలు రోడ్లు చిత్తడి, చిత్తడిగా మారాయి. దాంతో వాహనదారులు, పాదచారులు గ్రామాలలో తిరగాలంటే నరకయాతన పడుతున్నారు. బురదమయంగా ఉండడంతో ప్రతి నిత్యం ప్రజలకు తిప్పలు తప్పడం లేదని వాపోతున్నారు. కాని వర్ష కాలం వచ్చిందంటే చాలు ఆ గ్రామాల నుండి వచ్చే ప్రజలకు బురద లో నానతంటలు పడుతూగ్రామంలో తిరగాల్సిన పరిస్థితి మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో వృద్ధులు,రోగులు బురద నీటిలో నడుస్తూ అవస్థలు పడుతున్నారు.సంబంధిత అధికారులకు తెలిసిన స్పందించడం లేదని ఇకనైనా పాలకులు, అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వృద్ధాశ్రమాల్లో అన్నదానం

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డులో ఉన్న ఆగాపే అనాథాశ్రమం లో వ డుగూరు హుస్సేన్ పీరా మూడవ వర్ధంతి సందర్భంగా ఆదివారం కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆగాపే అనాథశ్రమం నిర్వాహకులు బత్తుల ప్రసాద్ పేర్కొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలోని వృద్ధాశ్రమం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు వృద్ధాశ్రమ నిర్వాహకురాలు కృష్ణవేణి విక్రమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ పీరా,కుటుంబ సభ్యులు మహమ్మద్ ఫారుక్, షామీర్, బిఎస్ఎఫ్ షేక్షావలి, అల్తాఫ్, అప్సర్, ఆఫ్రిది, ఆర్యన్ షహ జైన్ తదితరులు పాల్గొన్నారు.

కాపు కళ్లల్లో ఆనందం కోసమే...విలేకరి ఇల్లు ధ్వంసం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కళ్లల్లో ఆనందం కోసమే బొమ్మనహాల్ మండల న్యూస్-టుడే విలేకరి వెంకటేసులు ఇల్లు వైసీపీ నాయకులు కూల్చారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు విమర్శించారు. బొమ్మనహాల్ మండలం ఉద్దేహాల్ గ్రామంలో శనివారం సీనియర్ పాత్రికేయుడు వెంకటేసులు ఇంటిని జేసీబీతో కూల్చడాన్ని ఆదివారం ఒక ప్రకటనలో ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. విలేకరి కుటుంబం నిజంగా రోడ్డు స్థలాన్ని ఆక్రమించి ఉంటే ముందస్తు నోటీసు ఇచ్చిన తరువాత తగిన చర్యలు తీసుకుని ఉంటే ఎవరూ తప్పుపట్టబోరన్నారు. అధికారులు కాకుండా వైసీపీ నాయకుల పర్యవేక్షణలో కూల్చివేత జరగడం వెనుక రాజకీయ కోణం ఉన్నట్లు స్పష్టమవుతోందన్నారు. కాపు రామచంద్రారెడ్డిపై ఈనాడులో వ్యతిరేక కథనాలు రాకుండాఉంటే బహుశా ఈకూల్చివేత జరిగి ఉండేది కాదేమోనని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే కాపు అక్రమాలను,పల్లెల్లో గడప గడపలో అతనిపై ప్రజలు తిరగబడుతున్న తీరును వెంకటేసులు నిష్పాక్షికంగా వార్తల రూపంలో అందిస్తున్నార న్నారు. ప్రతిచోటా కాపు అసమర్థతను ప్రజలు నిలదీస్తుండటం, అవి పత్రికల్లో ప్రచురితమవుతుండడం ఎమ్మెల్యేకు నచ్చడం లేదన్నారు. ప్రజల్లో పెల్లుబుకుతున్న వ్యతిరేకతను జీర్ణించుకోలేని కాపు రామచంద్రారెడ్డి వైసీపీ స్థానిక నాయకులను రెచ్చగొట్టి విలేకరి ఆస్తిని ధ్వంసం చేయించాడన్నారు.సదరువ్యవహారంకోర్టులో ఉందని విలేకరి పదేపదే చెబుతున్నా, వినిపించుకోకుండా జేసీబీతో కూల్చి వేయడం దుర్మార్గమన్నారు. వైసీపీ నాయకులను నిలువరించకుండా మిన్నకుండిపోయిన అధికారులపై ఎమ్మెల్యే ఒత్తిడి పనిచేసి ఉంటు ందన్న అనుమానం ఆయన వ్యక్తం చేశారు.ఉద్దేహాల్ గ్రామంలో జరిగిన కూల్చివేతపై ఉన్నతాధికారులుచర్యలు తీసుకుని, విలేకరి వెంకటేసులు కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రశాంతంగా పండుగలను జరుపుకోవాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : గ్రామాల్లో మొహరం, పండుగ వినాయక చవితి పండుగలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని రూరల్ సీఐ గ్రామస్తులకు సూచించారు. ఆదివారం రూరల్ పోలీస్ స్టేషన్లో సీఐ గ్రామస్తుల సమావేశం నిర్వహించారు. పండుగలలో గొడవలు పడినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. భవిష్యత్తులో పండుగలకు ఎటువంటి అనుమతులు ఇవ్వమని తెలియజేశారు.ఈ సమావేశంలో రూరల్ ఎస్సై సురేష్ బాబు, కసాపురం పిఎస్ ఎస్ఐ గోపాలుడు, సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతికి వ్యతిరేకంగా గోనెపట్టలతో నిరసన

విశాలాంధ్ర - శింగనమల : ఎస్సీ నియోజకవర్గం శింగనమల మండలం పెరవలి రెవిన్యూ పొలం సర్వే నంబరు 160 లో3-60 ఎకరాలుభూమి కోసం భర్తలు లేని ముగ్గురు దళిత మహిళలు గత పది రోజులుగా భూమిలోనే ఎండనక వాననక భూమిని అగ్రవర్ణాల వారు ఆక్రమించుకుంటారని, రాత్రి పగలు ఉద్యమాలు చేస్తున్నా శింగనమల రెవెన్యూ అధికారులు ఏమాత్రం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారని, అధికారుల దాష్టీకానికి బలి అవుతున్నారని, పై అధికారుల ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తున్న శింగనమల తాహసిల్దార్ స్పందించకపోవడంతో ఎమ్మార్పీఎస్, దళిత సంఘాలు ప్రజా సంఘాలు, బాధితులకు న్యాయం జరిగేంత వరకు బాధితుల పక్షాన నిలబడతామని అందులో భాగంగా సోమవారం గోనెపట్టలతో నిరసన కార్యక్రమం చేపడతామని దళిత సంఘ నాయకులు చిన్న ఆంజనేయులు పుల్లప్పలు తెలిపారు. ఈ కార్యక్రమానికి దళితులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

25న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఉరవకొండ : సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని, విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని ఈనెల 25వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ ఉరవకొండ పట్టణ కన్వీనర్ చిరంజీవి తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ హాస్టల్లో ధరల కనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని కాస్మోటిక్ చార్జీలు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న వార్డెన్, కుక్, అటెండర్, వాచ్మెన్ కామాటి,ట్యూటర్ పోస్టులు భర్తీ చేయాలని, సొంత భవనాలు ఏర్పాటు మినరల్ వాటర్ ప్లాంట్ కేజీబీవీ, గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ అదనపు తరగతి గదులు ఏర్పాటు మహిళల వసతి గృహాలకు కాంపౌండ్ వాల్ ప్రభుత్వ పాఠశాలలో, జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు తో పాటు యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు విడుదల ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ డిగ్రీ పాత పద్ధతిలో కొనసాగించాలని ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజు నియంత్రణ హక్కు చట్టం తీసుకొని రావాలి, జీవో నెంబర్ 72రద్దు చేయాలి, అనంతపురం నగరంలో ఉన్నటువంటి సెంట్రల్ యూనివర్సిటీకు నిధులు కేటాయించే విధంగా కేంద్ర ప్రభుత్వం పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకొని రావాలి తదితర డిమాండ్లు అన్నింటినీ కూడా పరిష్కరించాలని చేపట్టిన విద్యా సంస్థల బందును జయప్రదంచేయాలనికోరారు.స్థానిక ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

డి.హీరేహాళ్ : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్,ఎస్ఎస్‌యూఐ,ఏఐఎస్‌ఏ,ఏఐడిఎస్ఓ,టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాయదుర్గం తాలుకా వ్యాప్తంగా ఈ నెల 25వ తేదీన విద్యాసంస్థలు బంద్ కి పిలుపునిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాయదుర్గం తాలూకా అధ్యక్షులు అంజి, ఏఐవైఎఫ్ రాయదుర్గం తాలూకా ప్రధాన కార్యదర్శి కొత్రేష్‌లు పేర్కొన్నారు. ఆదివారంరాయదుర్గం పట్టణంలో విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని,ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్‌రెడ్డిపాదయాత్రచేస్తూ అధికారంలోకి రాగానే సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో చదువుతున్న విద్యార్థులకు సన్న బియ్యాన్ని ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తానని, ప్రభుత్వ నూతన భవనాలను కట్టిస్తానని, హామీ ఇచ్చి అధికారం వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ప్రభుత్వ బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని, పెరిగిన నిత్యవసర సరుకుల ధరలను అనుగుణంగా ప్రీ మెట్రిక్ విద్యార్థులకు 2000 పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు 3000రూపాయలు చొప్పున పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యాన్ని అందించి, ట్రంకు పెట్టెలు, దుప్పట్లు ,ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేయాలని ప్రభుత్వ హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్,అటెండర్,ట్యూటర్, కమాటి, వాచ్మెన్ పోస్టులు భర్తీ చేయాలని ,హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించాలని, శిథిలావస్థలో ఉన్న భవనాలను నాడు - నేడు ద్వారా మరమ్మత్తులు చేయించి విద్యార్థులకు సరిపడా బాత్రూమ్స్, టాయిలెట్స్, తాగడానికి మంచినీటి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. అమ్మాయిల రక్షణ కొరకు హాస్టల్ల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించి, ప్రభుత్వమే ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరే విద్యార్థులకు ఆన్లైన్ ప్రక్రియను రద్దు చేసి పాత పద్ధతిని కొనసాగించాలని, నాలుగు సంవత్సరాల డిగ్రీ విధానాన్ని రద్దు చేసి మూడు సంవత్సరాల డిగ్రీని కొనసాగించాలని అన్నారు.ప్రభుత్వ విశ్వ

విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 5000 ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేసి, ప్రతి యూనివర్సిటీకి 100కోట్లరూపాయలనిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తదితర విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈనెల 25వ తేదీన రాష్ట్ర వ్యాప్త పిలుపులో జిల్లా వ్యాప్తంగా కేజీ టు పీజీ వరకు విద్యాసంస్థల బంద్ కి పిలుపు నిస్తున్నామన్నారు. రాయదుర్గం తాలూకా వ్యాప్తంగా విద్యార్థిని, విద్యార్థులుప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు, మేధావులు విద్యా రంగ సమస్యల పరిష్కారానికై జరుగుతున్నటువంటి విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు కుమార్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అరుణ్, నావణీత్, ఏఐవైఎఫ్ నాయకులు వివేక్ తదితరులు పాల్గొన్నారు.

మానవ మృగాలను ఉరితీయాలి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మణిపూర్‌లో కుకీ తెగకు చెందిన ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి, లైంగిక దాడి చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ తాలుకా కార్యదర్శి ఎం.నాగార్జున పేర్కొన్నారు. ఆదివారం రాయదుర్గం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సీపీఐ, ఏపీ మహిళా సంఘం సభ్యులు విలేఖర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మణిపూర్ సీఎం బిరేన్ సింగ్ జరిగిన సంఘటనకు బాధ్యత వహిస్తూతమ పదవికి వెంటనే రాజీనామా చేయాలని, ఈ సంఘ టనపై హోం శాఖ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో అసలు రాజ్యాంగం అమలు అవుతూన్నదా? మణిపూర్ లో ఉన్నటు వంటి అపార ఖనిజ సంపదను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పేందుకు ఆదివాసీలు మధ్య చిచ్చు పెట్టి కొండలు భూములు తవ్వుతూ ఖనిజ సంపదను దోచేందుకు ప్రయత్నిస్తుంటే అక్కడి కుకి జాతి అడవి బిడ్డలు అడ్డుకుంటే ఎస్టీ జాబితాలో ఇంకొక జాతిని కన్వర్ట్ చేసే ప్రయత్నంలో ఆదివాసులు తిరగబడితే ఈ విధంగా విధ్వంసం సృష్టిస్తూ అత్యాచారాలు చేస్తూ ఆదివాసీల ప్రాణాలు బలి తీసుకుంటూ పోతున్నారన్నారు. మణిపూర్‌లోని కాంగ్‌పోక్పీ జిల్లాలో మహిళలపై సాగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు నేడు వెలుగులోకి రావడం చూస్తుంటే ఇంకా ఎన్ని అఘాయిత్యాలు జరిగాయో అర్థంచేసుకోవచ్చన్నారు. ఈ ఘటనలో ఆ మహిళలపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారని, ఈ దుర్మార్గమైన ఘటన జరిగి ఇప్పటికి రెండు నెలలు అయినా కూడా బయట ప్రపంచానికి తెలియకుండా ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు బంద్ చేసి అడ్డుకున్నారన్నారు. జీరో ఎఫ్ఐఆర్ ఫైల్ చేసి వున్నా పోలీసులు,అధికార పాలనా యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటిదాకా నోరెత్తని ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రులు తాము తీవ్రంగా బాధపడుతున్నా మంటూ నేరస్తులను కఠినంగా శిక్షిస్తామని ప్రకటనలు గుప్పిస్తున్నారన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇలాగే వుంటే ఈ ఘటనను సుమోటోగా తీసుకుంటామని సుప్రీంకోర్టు తీవ్రంగా వ్యాఖ్యానిం

చిందన్నారు. ఆదివాసీ మహిళగా రాష్ట్రపతి మాత్రం ఇంకా స్పందించలేదని, హోం శాఖ ఉన్నదా లేదా తెలియాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్‌పోక్పీ జిల్లాలోమహిళలపై అమానుష కాండకు కారకులైన నేరస్తులందరినీ తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని సీపీఐ. మహిళా సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు. సీపీఐ సహాయ కార్యదర్శి గురుస్వామి, రాయదుర్గం పట్టణం నుంచి నరసింహులు, రాయదుర్గం మండలం సీపీఐ కార్యదర్శి దుర్గన్న, వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ అనుబంధం నాగరాజు, గుమ్మగట్ట మండల కార్యదర్శి తిప్పేస్వామి పాల్గొన్నారు.

జెఎన్టియుఏ : మణిపూర్‌లో మహిళలపై అత్యాచారం చేసిన మానవ మృగాలను ఉరితీయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్‌కుమార్, ఏఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయి స్వామి, కార్యదర్శి చిరంజీవిలో పేర్కొన్నారు. ఆదివారం నీలం సంజీవరెడ్డి భవనంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు.రైల్వేస్టేషన్ నుంచి క్లాక్‌టవర్ వరకు విద్యార్థులు ప్రజా సంఘాల నాయకులతో ర్యాలీ చేపట్టారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మానవ హక్కుల, రాజ్యాంగ రక్షణ కల్పన చేపటకపోవడంవిఘాతం కలిగిస్తుంది అన్నారు.

దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పై వ్యతిరేకంగా వార్తలు రాశారని అధికారుల సమక్షంలో వైకాపా నాయకులు 60మందికి పైగా మా పై దాడి చేశారని, మండలంలోని ఉద్దేహాల్ గ్రామానికి చెందిన పి.రోజావతి దీనిపై మాజీ సర్పంచ్ కోటిరెడ్డి, బోయ వన్నూరు స్వామి అలియాస్ ఎమ్మెల్యే కొండయ్య, మారుతి ,చంద్ర, వీరేష్, శంకరయ్య ఆధ్వర్యంలో 60మందికి పైగా అధికారుల సమక్షంలో మాపై దౌర్జన్యం చేసి ఆడులకు పాల్పడి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా బంకులను, ప్రహరీ గోడను ధ్వంసం చేశారని తెలిపారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ, డీజీపీలకు ఫిర్యాదులు చేసినట్లు రోజావతి తెలిపారు. ఈ మధ్యకాలంలో అక్రమ ఇసుక రవాణాపై ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డికి వ్యతిరేకంగా వార్తలు రాశారని, అక్కసుతోనే ఈ దౌర్జన్యానికి పాల్పడినట్లు ఆమె ఆరోపించింది. గతంలో ఎస్పీ గారికి ఫిర్యాదు చేసిన స్పందించలేదని తెలిపారు.

ఎరువుల తయారీ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర - శింగనమల : మండల పరిధిలోని చక్రాయపేట గ్రామ సమీపంలో గల స్వర్ణభూమి ఎరువుల తయారీ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ

అధికారిని ఉమా మహేశ్వరమ్మ తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించి, స్టాకు వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసి పంపాలని సూచించారు. అలాగె ల్యాబ్‌లో పరిశీలన చేస్తున్నటువంటి విధానన్ని పరిశీలించారు. ఆర్గానిక్ ఇన్పుట్స్ రిజిస్టర్లు వేరు వేరు గా నమోదు చేయాలని సూచించారు.వ్యవసాయ అధికారికి పరిశీలన నిమిత్తంశాంపిల్స్ తీసుకోవాలని సూచించారు.టెక్నికల్ ఏఓ బాలానాయక్,మండలవ్యవసాయాధికారి అన్వేష్‌కుమార్ పాల్గొన్నారు.

టిడిపి బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : ఓటర్ సవరణపై టిడిపి బూత్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి బూత్ ఏజెంట్లకు సూచించారు. ఆదివారం గుత్తి ఆర్ అండ్ బిలో టిడిపి క్లస్టర్ యునిట్,భూత్ ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లాడుతూ...తెదేపా సాను భూతి పరుల ఓట్లు తొలగించి మరో సారి అధికారంలోకి రావాలని వైసీపీ చూసున్నాడని అన్నారు.అలాంటి తప్పు జరగకుండా, బిఎల్‌ఓల సమక్షంలో ఓటర్ వెరిఫికేషన్ జరుగుతుంది కనుక తెదేపా బిఎల్ఎలు కూడా ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయాలని, ఒకే డోర్ నెంబర్ పై ఎక్కువ ఓటర్లు ఉన్న, వివాహమై వారివి,చనిపోయిన వారివి, వలస వెళ్లిన వారివి గుర్తించి, దొంగ ఓట్లను గుర్తించి తొలగించేటట్లు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమంలో వైసిపి వాలంటరీలు పాల్గొంటే ఫోటోలు, వీడియోలు తీసుకుని సంబంధిత అధికారికి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ అధ్యక్షులు రవి శంకర్ గౌడ్, మండల అధ్యక్షులు బర్దివల్లి, మైనార్టీ నాయకులు టౌన్ బ్యాంక్ అధ్యక్షులు జిలాన్,నాయకులు దిల్కా శీను, మాజీ ఎంపీపీ వీరేష్, మైనార్టీ నాయకుడు బస్నేపల్లి వల్లి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ వార్డ్ ఇన్చార్జులు, క్లస్టర్లు, బిఎల్‌ఏ లు, మండల పట్టణ జిల్లా తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు పదివేల రూపాయలు పెట్టుబడి సాయం ఇవ్వాలి

విశాలాంధ్ర-శింగనమల : ఎకరాకు పదివేల రూపాయలు పెట్టుబడి సహా యం ఇవ్వాలని రైతుల అప్పులను రద్దు చేయాలని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని,నష్టపోయిన ప్రతి పంటకు బీమా వర్తింపజేయాలని, సోమవారం రైతులతోజరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా

కార్యనిర్వాహక అధ్యక్షులు చిరుతల మల్లికార్జున మీడియా సమావేశంలో పిలుపునిచ్చారు.ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ వ్యతిరేక విధానాల వల్ల రైతాంగం సంక్షోభంలోకి నెట్టబడిందని, ఇప్పటికే సాగు ఖర్చులు పెరిగిపోయి గిట్టుబాటు ధరలు లేక పంటలు నష్టపోవడం వల్ల రైతులు అప్పులమీద అప్పులు పెరిగిపోయాయని, అందుకోసమే ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన రైతుల దగ్గర పెట్టుబడులకు డబ్బులు లేకపో వడం వల్ల వ్యవసాయం వైపు ముగ్గు చూపలేదన్నారు. అందుకోసమే రైతాం గాన్ని గట్టెక్కించడానికి తెలంగాణ ప్రభుత్వ తరహాలో రైతులకు ఎకరాకు పదివేల రూపాయలు చొప్పున ఎన్ని ఎకరాలు ఉన్నా సహాయం అందించి రైతంగాన్ని ఆదుకోవాలనిడిమాండ్ చేశారు. అదేవిధంగా రైతుల అప్పులు పెరిగిపోయి అనేకమందిఅప్పులభారాన్ని మోయలేక ఆత్మహత్యలు చేసుకుం టు న్నారని, అందుకోసం కేరళ ప్రభుత్వం తరహాలో రైతులకు సంపూర్ణ రుణమాఫీ ప్రకటించాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక పోవడం నష్టాలకు పంటలు అమ్ముకోవడం వల్ల రైతులకు అన్యాయం జరుగుతోందని, అందుకోసమే డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం పెట్టుబడులకు అదనంగా 50శాతం కలిపి మద్దతు ధరలు కల్పించాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల, నకిలీ విత్తనాలతో నష్టపోయిన ప్రతి పంటకు సమగ్ర పంటలు బీమా విధానాన్ని ప్రవేశపెట్టి దిగుబడి ఆధారంగా పంటల బీమాని వర్తింపచేయాలన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం సోమవారం 24వ తేదీ అనంతపురం కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ ధర్నాకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వి.వి ప్రసాద్ హాజరవుతున్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు అనుబంధ సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కూడేరు : రైతు సమస్యల పరిష్కారానికై జూలై 24న అనంతపురం కలెక్టర్ కార్యాలయం వద్ద ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని ఆదివారం కూడేరు మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏపీ రైతు సంఘం నాయకులు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.ఏపీ రైతు సంఘం ఉరవకొండ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కురుగుంట మనోహర్ మాట్లాడుతూ రైతుల రుణాలను మొత్తం మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలము చెందాయని పేర్కొన్నారు. తెలంగాణ తరహాలో రైతుకు,కౌలు రైతులకు ప్రతి ఎకరాకు పదివేల రూపాయలు సాగు సహాయం కింద ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు బీమాను మంజూరు చేయాలని పేర్కొన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను తక్షణం అమలు చేయాలన్నారు. 50సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు పదివేల రూపాయలు ఫించన్ ఇవ్వాలన్నారు. వీటితోపాటు అనేక డిమాండ్స్ తో రైతాంగ సమస్యల పరిష్కారానికై కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ధర్నా కార్యక్రమంకు ఉరవకొండ నియోజకవర్గంలోని రైతులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.రైతు సంఘం నాయకులు, రమణ, నారాయణమ్మ, ప్రసాద్, వెంకటేష్, ఖాసింపిరా తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరవధిక దీక్ష

విశాలాంధ్ర - ఉరవకొండ : ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఈనెల 24వ తేదీ సోమవారం నుంచి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరవధిక దీక్షను కొనసాగిస్తున్నామని దీనిని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ వేదిక జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల,మహాత్మ జ్యోతిరావు పూలే, ఏకలవ్య బాలికల గురుకుల పాఠశాలలో గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగులలో పురుషులను తొలగించి మహిళా ఉద్యోగులు మాత్రమే నియమించాలని పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో తరగతుల వారీగా అడ్మిషన్ల సంఖ్య పెంచాలన్నారు. 2023 విద్యా సంవత్సరంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. తాడపత్రి మరియు ములకలేడులో నూతనంగా నిర్మించిన గురుకుల పాఠశాలను ప్రారంభించకుండా కాలయాపన చేస్తూ అద్దె భవనాలలో పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని నూతనంగ నిర్మించిన పాఠశాలలో తరగతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కొర్రపాడు,రోళ్ళ, నాయన పల్లి క్రాస్ పాఠశాల లలో అదనపు తరగతి గదులు నిర్మించి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక దీక్షలో జిల్లావ్యాప్తంగా ఉన్న విద్యార్థి,కుల, ప్రజాసంఘాల సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 24, జూలై 2023

25 న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలను బందు నిర్వహించడం జరుగుతుందని, ఈ బందును విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు పోతలయ్య, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు ఆర్గనైజేషన్ కార్యదర్శి ఇర్షాద్, పట్టణ అధ్యక్షుడు బండారు చైతన్యలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణం లోని ఎస్సీ బాలుర వసతి గృహంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తూ, అధికారంలోకి రాగానే సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో చదువుతున్న విద్యార్థులకు సన్న బియ్యాన్ని ఏర్పాటు చేసి, మౌలిక సదుపాయాలు కల్పిస్తానని, ప్రభుత్వ నూతన భవనాలను కట్టిస్తానని హామీ ఇచ్చి అధికారం వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ప్రభుత్వ బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని, పెరిగిన నిత్యవసర సరుకుల ధరలను అనుగుణంగా ప్రీ మెట్రిక్ విద్యార్థులకు 2000 పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు 3000 రూపాయలు చొప్పున పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యాన్ని అందించి, ట్రంకు పెట్టెలు, దుప్పట్లు ,ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేయాలని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ ,అటెండర్, ట్యూటర్, కమాటి , వాచ్మెన్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ,హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించాలని, శిథిలావస్థలో ఉన్న భవనాలను నాడు - నేడు ద్వారా మరమ్మత్తులు చేయించి, విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు, టాయిలెట్స్, తాగడానికి మంచినీటి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అమ్మాయిల రక్షణ కొరకు హాస్టల్ల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించి, ప్రభుత్వమే ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరే విద్యార్థులకు ఆన్లైన్ ప్రక్రియను రద్దు చేసి, పాత పద్ధతిని కొనసాగించాలని, నాలుగు సంవత్సరాల డిగ్రీ విధానాన్ని రద్దు చేసి, మూడు సంవత్సరాల డిగ్రీని కొనసాగించాలని తెలిపారు.ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 5000 ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేసి, ప్రతి యూనివర్సిటీకి 100 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తదితర విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈనెల 25వ తేదీన రాష్ట్ర వ్యాప్త పిలుపులో జిల్లా వ్యాప్తంగా కేజీ టు పీజీ వరకు విద్యాసంస్థల బంద్ కి పిలుపునిస్తున్నామన్నారు.ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు, మేధావులు, విద్యా రంగ సమస్యల పరిష్కారానికై జరుగుతున్నటువంటి విద్యాసంస్థల బంద్ ను సహకరించి, జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు శివ, పట్టణ నాయకులు, సాయి కిరణ్, జైపాల్, వినోద్, త్రివిక్రమ్, టీఎన్ఎస్ఎఫ్ ,షోషల్ మీడియా పార్లమెంట్ కోఆర్డినేటర్ తోట వాసు, టిఎన్ఎస్ఎఫ్ ధర్మవరం నియోజకవర్గ ఉపాధ్యక్షులుచిన్నూరు వినోద్,డైలె నాగరాజు, రెబల్ ఆది, టీఎన్ఎస్ఎఫ్ ధర్మవరం నియోజకవర్గ ఆర్గనైసింగ్ కార్యదర్శి గొట్లూరు వినోద్,బిల్లే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కదిరి : రాష్ట్ర వ్యాప్తంగా జులై 25 న విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే విద్యాసంస్థల బంద్ ను జయ ప్రదం చేద్దామని ఏఐవైఎఫ్ జిల్లాకార్యదర్శి.బిల్లు కుళ్లాయప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్లా, కార్యవర్గ సభ్యుడు అశోక్,సాయి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర - ఓబులదేవర చెరువు : అధికారులు నిద్రమత్తు వీడి జర్నలిస్టులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఒడి చెరువు మండలంలో పత్రిక విలేకరులు గత వారం రోజుల నుండి ఇంటి పట్టాల కోసం రిలే దీక్షలు చేపట్టి ఆందోళన వ్యక్తం చేస్తున్న సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం చాలా హేయమైన చర్య అన్నారు.నిత్యం ప్రజా సమస్యల కోసం పనిచేసే విలేకరులకు ఇంటి పట్టాలు ఇవ్వకపోవడం ప్రజా ప్రతినిధులకు సిగ్గుచేటు అన్నారు.స్థానికంగా ఉన్న కొంతమంది పాత్రికేయులకు గతంలో ఇంటి పట్టాలు మంజూరు చేశారని మిగిలిన వారికి ఇంటి పట్టాలు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం తగదన్నారు.ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పాత్రికేయుల సమస్య పరిష్కారం చేయకపోతే జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు.సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు,మండల కార్యదర్శి చలపతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప, జిల్లా ఉపాధ్యక్షులు పవన్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజేంద్ర తదితరులు జర్నలిస్టుల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని వారి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

ఎల్ఐసి నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పట్టణ ఎల్ఐసి బ్రాంచ్ లో ఎల్ఐసి ఏజెంట్ల సర్వసభ్య సమావేశంలో నూతన ఏజెంట్ల ఎల్ఐఏఎఫ్ఐ యూనియన్ ఆధ్వర్యంలో నూతన ఎల్ఐసి కార్యవర్గాన్ని జోనల్ డివిజన్ నాయకుల సమక్షంలోఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీలో బ్రాంచ్ అధ్యక్షులుగా బిక్క కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గండ్లూరి నాగభూషణ, కోశాధికారిగా సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా డీవీ. రమణారెడ్డి, రాజేంద్ర ప్రసాదు, సహకార దర్శిగా రామాంజనేయులు, గోపీనాథ్, జోనల్ ఉపాధ్యక్షులుగా ముప్పాల శివరాము ఎన్నుకోవడం జరిగిందని జోనల్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఆల్ ఇండియా నాయకులు నారాయణరెడ్డి-కడప డివిజన్ వారు తెలియజేశారు. తదుపరి నూతన కమిటీ వారికి ఎల్ఐసి ఏజెంట్లు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎల్ఐసి లో విశేష సేవలు అందించిన ఎల్ఐసి ఏజెంట్ రమేష్ ఘనంగా సన్మానించారు.

కుటుంబానికి సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఓ నిరుపేద కుటుంబానికి

ధర్మవరం ఎన్టీఆర్ ఫ్యాన్స్ వారు మూడు నెలలకు సరిపడా నిత్యవ సర సరుకులను వారు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ వారు, తారక్ చేయూత ట్రస్ట్ వ్యవస్థాపకులు రామాంజి మాట్లాడుతూ పామిడి నుంచి బ్రతుకు తెరువు కోసం ధర్మారంకు వచ్చి నివాసం ఉంటున్నారు అని తెలిపారు. కుటుంబంలో పెద్ద వ్యక్తికి కాలుకు ఆపరేషన్ జరిగి రెండు నెలలుగా మంచానికి పరిమితం కావడం జరిగిందన్నారు. ఇతనికి భార్య రిజ్వానా తో పాటు ముగ్గురు ఆడపిల్లలు కూడా ఉన్నారని, కుటుంబ పోషణ ఇబ్బంది పడుతుందన్న విషయాన్ని తాము తెలుసుకొని తారక్ చేయుట ట్రస్ట్ ద్వారా మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందించడం జరిగిందని తెలిపారు. పేద కుటుంబము గాని అనాధలు గాని గత కొన్ని సంవత్సరాలుగా మా వంతుగా మేము సేవలను అందించడంతోపాటు వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. దాతలు కూడా ముందుకు వస్తే పేదరికాన్ని లేకుండా చేయవచ్చునని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ వెంకీ, నవ కుమార్, రమేష్, ముత్యాలు, తుకారాం, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 15వ వార్షిక మహాసభ

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా స్థానిక మండల పరిధి

కల్పవల్లి కోగిర సంరక్షణ ప్రాంతం బుష్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం కల్పవల్లి సొసైటీ 15వ మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో కల్పవల్లి సొసైటీ వార్షిక నివేదిక లెక్కచారాలు ఆడిట్ రిపోర్టు పాలకవర్గ మార్పులు చేర్పులు పై చర్చలు జరిపారు. ఈ మహాసభ సమావేశమునకు ముఖ్య అతిథులుగా టీంబక్టుస్వచ్ఛంద వ్యవస్థాపకులు చైర్పర్సన్ బబ్లు గంగూలి, ప్రధాన కార్యదర్శి మేరీ వటవటం ప్రసంగిస్తూ కల్పవల్లి అవశ్యకత, భూమి నీరు పర్యావరణ సమతుల్యత వాతావరణ మార్పులు తదితర విషయాలు ప్రసంగించారు. కల్పన కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో యువకులు బాధ్యత తీసుకొని ముందుకు తీసుకువెళ్లాలని, యువతి యువకులకు పర్యావరణ పరిరక్షణ పై శిక్షణ ఇచ్చేందుకు బుష్ క్యాంప్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ మహాసభకు సంస్థ నుండి కల్పవల్లి మేనేజర్ శ్రీకాంత్, సొసైటీ సీఈవో చిరంజీవి కల్పవల్లి సిబ్బంది కల్పవల్లి అడవి పరిరక్షణ వాచర్, సొసైటీ సభ్యులు 400 మంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

విశాలాంధ్ర-నల్లమాడ: మండలంలోని కొత్తపల్లి తండాలో శనివారం రాత్రి విద్యుత్ షాక్ తో కె.కిరణ్ 26 మృతి చెందాడు. ఆదివారం మృతిని తండ్రి కిష్టప్ప, పోలీసు లు తెలిపిన వివరాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం అగ్రహారం గ్రామానికి చెందిన తలారి రాము,ఓబులేసు ,సత్యమయ్యలు కలిసి కొత్తపల్లి తండా గ్రామ సమీపంలో వ్యవసాయ పొలంలో కుందేళ్ళ వేటకు వెళ్లినట్లు తెలిపారు.విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు చెప్పారు. ఎస్ఐ వలీభాష,పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతిని వివరాలు తెలుసుకున్నారు.కేసు నమోదు చేసుకుని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టు మార్ట్ నిమిత్తం తరలించినట్లు తెలిపారు.

భగవంతుని పట్ల భక్తి భావాన్ని పెంచుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి ఒక్కరూ భగవంతుని ఎడల భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆర్యవైశ్య వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు పొలమడ రూపరాగిణి కార్యదర్శి కాకుమాని

కళ్యాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం అధిక శ్రావణమాసం ను పురస్కరించుకొని ఆర్యవైశ్య కుటుంబాలలో 33రోజులపాటు"లక్ష్మీ రావే.. మా ఇంటికి"అను కార్యక్రమాన్ని చేపట్టారు. పొలమడ రూప రాగిణి, కాకుమాని కళ్యాణి మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరములకు ఒకసారి శ్రావణమాసం వస్తుందని, ఈ శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్యుల ఇళ్లల్లో 33 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలుత లక్ష్మీ, నారాయణుల విగ్రహాన్ని వాసవి గుడి నుండి పూజ దాత ఇంటికి ఊరేగింపుగా వెళ్లి, అక్కడ పూజలు ముగిసిన తర్వాత తిరిగి గుడికి చేరడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని,సకాలంలో వర్షాలు కురిసి,రైతులకు అధిక దిగుబడి ను పంటలో ఇవ్వాలని కోరుతూ పూజలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు.వాసవి మహిళా మండలిసభ్యులు సింగనమల విజయ ప్రశాంతి శోభా పాల్గొన్నారు.

పేదలకు వైద్యం చేయడంలోనే సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం: పేదలకు వైద్యం చేయడంలోనే ఎంతో సంతృప్తి, సంతోషం ఉందని చైర్మన్ దాసరి వెంకటేశులు,(చిట్టి), అధ్యక్షులు బివి. రమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ చౌడేశ్వరి దేవాలయం ఆవరణములో ఆదివారం శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో 89వ ఉచిత వైద్య చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఎన్నో సంవత్సరాలుగా కుల, మతాలకు అతీతంగా అనారోగ్యంగా ఉన్న వారికి, నైపుణ్యం కలిగిన వైద్యులచే వైద్య చికిత్సలతో పాటు మందులను కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. బిపి, షుగర్ పరీక్షలతో పాటు శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి వారి అనారోగ్యం పట్ల వైద్య చికిత్సలను కూడా అందిస్తున్నారు. ఈ సందర్భంగా చిట్టి, వెంకటరమణ మాట్లాడుతూ ప్రతినెల చివరి ఆదివారం ఇటువంటి వైద్య సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఇప్పటికే ప్రజల యొక్క మన్ననలు పొందడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు చింత లక్ష్మీ నరసమ్మ, కీర్తిశేషులు చింతా రామకృష్ణల జ్ఞాపకార్థం వీరి కుమారులు చింత వెంకట రంగయ్య, చింత కృష్ణ మూర్తులు వ్యవహరించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా నిష్ణాతులైన వైద్యులైన వివేకుల్లయప్ప, వెంకటేశ్వర్లు, సాయి స్వరూప్, సుబ్రహ్మణ్యం ల చేత రోగులకు వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను కూడా వివరించడం జరిగిందని తెలిపారు. అనాధలు, పేదవారికి ఇటువంటి వైద్య

సౌకర్యం కల్పించుట అంతా అమ్మవారి ఆశీస్సులతోనే జరుగుతోందని తెలిపారు. నేటి దాత అయిన చింత వెంకట రంగయ్య ప్రతినెల నిర్వహించే ఈ శిబిరంలో ఎన్నిసార్లు అయినా నన్ను దాతగా స్వీకరించాలని వారు తెలపడంతో, కమిటీ సభ్యులు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలపడం జరిగిందని తెలిపారు. డాక్టర్ వినయ్ (ఫిజియోథెరిప్) సహకారంతో కూడా ఈ శిబిరం విజయవంతం కావడం చాలా సంతోషమని తెలిపారు. వైద్య చికిత్సలతో పాటు నెలకు సరిపడా మందులను కూడా ప్రతి ఒక్కరికి అందజేశామని తెలిపారు. ఈ శిబిరంలో 197 మంది రోగులు పాల్గొని వైద్యమును,మందులను పొందడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా అనాధలు, వృద్ధులకు కూడా మా ఆలయ అభివృద్ధి సంఘం తరఫున ఒక్కొక్కరికి 200 రూపాయలు పెన్షన్ కూడా అందజేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి సంఘం కార్యదర్శి సిరివెన్నెల రాధాకృష్ణ, ఉప కార్యదర్శి బండి నాగరాజు, ఎం. అశ్వత్ నారాయణ, సభ్యులు పెద్దకోట్ల విజయ్, పెద్ద కోట్ల భాస్కర్ లతోపాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంకు చిత్తశుద్ధితో కృషి

విశాలాంధ్ర - హిందూపురం : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల చర్యలు గైకొంటుందని, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బాల యేసు డిగ్రీ కళాశాలలో జరిగిన సన్మాన సభకు హాజరై ఆయన మాట్లాడుతూ, ఇటీవల జరిగిన ఎన్నికల్లో తనను గెలిపించినందుకు ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు చెప్పారు. వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం తమ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో విన్నూత పథకాలు అమలు పరుస్తుం దన్నారు. ఇందుకు ఉపాధ్యాయుల సహకారం ఎంతో ఉందన్నారు. నాడు - నేడు,అమ్మ ఒడి, విద్యా కానుక వంటి పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఉపాధ్యాయులు కూడా సహకారం అందివ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం త్వరలోనే చర్యలు తీసుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో, రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు ఎంతో దృష్టి పెట్టారన్నారు.సీఎం చర్యలు సాహసోపేతమైనవని కొనియాడారు.

2008 1998 డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయులకు అన్ని విధాల న్యాయం చేస్తామన్నారు. పదవీ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచడం వంటి విషయాల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. ఎంపీ ఎస్ ఉపాధ్యాయుల వివిధ సమస్యలను ఆ సంఘం స్థానిక నాయకులు ఈశ్వర్ రెడ్డి, సుధాకర్, గోపీనాథ్ రావు నేతృత్వంలో ఎమ్మెల్సీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ. నాగరాజు, ఏ. గోపాల్, సల్మాన్ రాజ్, పి ఆర్ టి యు నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, పుల్లారెడ్డి, వైయస్సార్ టి ఎఫ్ నాయకులు అశోక్ కుమార్ రెడ్డి, స్థానిక నాయకులు మధుసూదన్ రెడ్డి రంగధాం రెడ్డి, చెన్నారెడ్డి, నాగరాజు ఈశ్వర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ రామరామచంద్ర రెడ్డిని ఘనంగా సన్మానించారు.

మీ భవిష్యత్తుకు టీడీపీ గ్యారెంటీ

విశాలాంధ్ర-ధర్మవరం: పేదవారి జీవితాలలో ఆనందము టిడిపి ద్వారానే వస్తుందని టిడిపి నాయకులు 11వ వార్డు ఇంచార్జ్ షాహీర్, 12వ వార్డు ఇన్చార్జి సమీర్, యూనిట్ ఇన్చార్జ్ తిరుమలేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం భవిష్యత్తుకు గ్యారెంటీ అన్న పథకాలతో వారు ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో నిత్యావసర ధరలు పెరుగుదలతో పేదవారి జీవితాలు అతలాకుతలం అయ్యాయని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో విద్యుత్ ఛార్జీలు 9సార్లు, ఇంటి పన్నులు నాలుగుసార్లు, ఆర్టీసీ చార్జీలు మూడుసార్లు, కొత్తగా చెత్త పనులు పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందని వారు మండిపడ్డారు. ఇక వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని అంతిమ గడియలే వచ్చాయని తెలిపారు. పేదవాని ఆనందాన్ని చూడటానికే టిడిపి పేదల తరఫున ఎన్నో పోరాటాలను నిర్వహిస్తుందని తెలిపారు. పన్నుల పెంపులో వైసీపీ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా నేడు భవిష్యత్తుకు గ్యారెంటీ అన్న కరపత్రాలను 11వ,12 వార్డులలో ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వెళ్లిన చోటల్లా ప్రజలు తమ బాధలు చెప్పుకుంటూ బాధను వ్యక్తం చేయడం దారుణం అన్నారు. వీటన్నిటికీ కారణం ఒకే ఒక్క ఛాన్స్ అన్న పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేయడం జరిగిందని తెలిపారు. నేడు చంద్రబాబు నాయుడు ఎన్నో పథకాలను మేనిఫెస్టిలో విడుదల చేశారని తెలిపారు. ప్రస్తుతం ప్రజలు కూడా వైసీపీ ప్రభుత్వ పాలనపై విసుకు చెందారని, టిడిపి వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు సేక్ష, రమాదేవి, మంజుల, మహేష్, క్లస్టర్ ఇంచార్జ్ లు రాళ్లపల్లి షరీఫ్, కాచర్ల కంచన్న, అంబటి సనత్, తలారి చంద్రమోహన్ బాబు, వెంకీ యాదవ్ రవి, భాను, మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను విమర్శించడం వారికి తగదు

విశాలాంధ్ర-అమడగూరు: మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు మాట్లాడటంపై అమడగూరు మండల కేంద్రంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఆదివారం వైసిపి మండల కన్వీనర్ ఇంటి వద్ద నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు పల్లె డౌన్ డౌన్, పల్లె హటావో, పుట్టపర్తి బచావో, అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్సివి జగనన్న సారథ్యంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని, పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేస్తూ, జగనన్న చూపిన బాటలోనే నడుస్తున్నామన్నారు. ఎక్కడ ఒక్క రూపాయి కూడా ప్రజల సొమ్ము దోచుకుని తినడం లేదన్నారు. దిద్దుకుంట శ్రీధర్ రెడ్డినీ విమర్శించే ప్రయత్నం మానుకోవాలని, లేనిపక్షంలో టిడిపిని నామరూపాలు లేకుండా చేస్తామని, అలా జరగకుండా ఉండాలంటే పల్లె బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని, మరలా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలని మాజీ మంత్రి ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు వైసివి సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఎక్కడ కూడాఎలాంటి అసంఘీక సంఘటనలు జరగకుండా నల్లమాడ సి ఐ రాజేంద్రనాథ్, స్థానిక ఎస్ఐ వెంకటనారాయణ, ఓడిసిఎస్ఐ గోపీనాథ్, గాండ్ల పెంట ఎస్సై మల్లికార్జున, పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.

కొత్తచెరువు : పుట్టపర్తి ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి నీ విమర్శించడం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి తగదని పుట్టపర్తి ఎంపీపీ రమణారెడ్డి జిల్లా వర్ఫ్ బోర్డ్ ఉపాధ్యక్షుడు షాజహాన్, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి తెలిపారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు దర్గా ప్రాంతం నుండి నాలుగు రోడ్ల కూడలిలో ధర్నా చేయడానికి సిద్ధం అవుతుండగా పోలీసులకు సమాచారం అందాలముతో సంఘటన స్థలానికి సిఐ రామయ్య, ఎస్సై లింగన్న పోలీసులు చేరుకొని వారిని అడ్డుకొని దర్గా ఆవరణం లోకి పంపించారు. వారు దర్గా మైదానంలో నిరసన తెలిపి పల్లె పైన వారు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే తన ఆస్తులను బ్యాంకుల్లో పెట్టి రుణాలు తీసుకున్నాడని, బ్యాంకులకు ఐపి పెట్టలేదని,ఆ బ్యాంకులకు గడువు లోపల డబ్బులు చెల్లిస్తారని, దీనిపైన ఆయన అనుచిత వాక్యాలు చేయడం ఎంతవరకు సమన్ జేసమన్నారు. తమరు అధ్యాపక వృత్తి నుండి వచ్చి అనంతకాలంలోనే వందల కోట్లు ఎలా సంపాదించారని ఆయన్ను ప్రశ్నించారు. ఎమ్మెల్యేని రాజకీయంగా దెబ్బతీయడానికి ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారు అన్నారు. ఎవరు ఎలాంటి వారు ప్రజలే నిర్ణయిస్తారు అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని, అలాంటి వ్యక్తి పైన ఆయనకు తగదు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు భాస్కర, వెంకట రాముడు, ధనుంజయ, సుబ్బారావు, ఎంపీటీసీ రఫీ, తాయబ్బు, అజీజ్, ఆంజనేయులు, తిరుమల దేవరపల్లి సర్పంచ్ కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ జంటపై ముస్లిం యువకులు దాడి

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు లోనే శివాలయం వద్ద ఆదివారం ఉదయం ప్రేమ జంటపై ముస్లిం యువకులు దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. పెనుగొండకు చెందిన ముస్లిం యువతీ పాలసముద్రం గ్రామానికి చెందిన యువకుడు ఇరువురు ప్రేమించుకొని వీరు ఆదివారం కావడంతో ద్విచక్ర వాహనంలో కొత్త చెరువులోనే బుక్కపట్నం రోడ్డు శివాలయం వద్ద వారు ఉండగా అటు వెళ్లిన ముస్లిం యువకులు వారిని చూసి ముస్లిం అమ్మాయిని హిందువు నీవు ఇక్కడికి ఎందుకు తీసుకొచ్చావు అని ఆ యువకుడి పై వీరు ముఖ్యముడిగా దాడి చేశారు. వారు పోలీస్ స్టేషన్కు చేరుకొని దాడికి పాల్పడిన వారిపైన ఫిర్యాదు చేశారు. ఎస్సై లింగన్న ముస్లిం యువకులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలకు మరొకసారి పాల్పడితే మీ పైన కటింగ్ చీరలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

మణిపూర్ మారణకాండ మానవత్వానికి మచ్చ

విశాలాంధ్ర - ధర్మవరం : ఈశాన్య రాష్ట్రం మణిపూర్ లో జరుగుతున్న అల్లర్లు, ప్రత్యేకించి మహిళలపై జరుగుతున్న మారణకాండ మానవత్వానికి మచ్చ అని జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రా రెడ్డి ఖండిస్తూ, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నందు స్థానిక నాయకులతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గడచిన రెండు మాసాలుగా మణిపూర్ రాష్ట్రంలో పెద్దఎత్తున హత్యలు, గృహ దహనాలు,అల్లర్లు జరుగుతున్నాయని,ఈ అల్లర్లను పరిష్కరించాల్సిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరన్ సింగ్ అల్లర్లను ప్రేరేపించే విధంగా కుకీలు విదేశీయులని,వలసవాదులని,చట్టానికి విరుద్ధంగా నివాసముంటున్నారని,అటవీ భూములను ఆక్రమించుకున్నారని జాతుల మధ్య ఘర్షణలు ప్రోత్సహిస్తూ, మైత్రేయి, కుకి జాతుల మధ్య జరుగుతున్న అల్లర్లను మతాల మధ్య అల్లర్లుగా సృష్టించి, మహిళను నగ్నంగా ఊరేగించడం, మానభంగం చేసి హత్య చేయడం మానవత్వానికి మచ్చగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, మణిపూర్ మారణకాండకు ముగింపు పలకాలని కోరారు. స్థానిక యుటిఎఫ్ నాయకులు రామకృష్ణ నాయక్, ఆంజనేయులు, లక్ష్మయ్య,రాంప్రసాద్,హరికృష్ణ,రామాంజినేయులు,అమర్ నారాయణరెడ్డి,విజయ భాస్కర్,సాయి గణేష్,జనార్ధన్ పాల్గొన్నారు.

చంద్రశేఖర్ ఆజాద్ జయంతి

విశాలాంధ్ర-పెనుకొండ: స్వాతంత్ర సమరయోదదు, బ్రిటిష్

సామ్రాజన్ని ఎదిరించిన విప్లవ వీరుడు చంద్రశేఖర్ అజాద్ 114 వ జయంతిని ఆదివారం మిట్ట మీద ఆంజనేయస్వామి ఫంక్షన్ హాల్ నందు పెనుకొండ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించినారు. ఆయన మాట్లాడుతూ ఆజాద్ దేశ స్వతంత్రం కోసం చేసిన త్యాగము,ప్రాణ త్యాగం గురించి ఆయన సేవలు గురించి కొనియాడారు.రవుఫ్, హైకోర్టు అడ్వకేట్శివరామకృష్ణ,రామాంజినేలు,మాజీఎంపీటీసీ నారాయణస్వామి, నంజుండా,బాషా,నరసింలు,రవికుమార్,శీనా,నారాయణ పాల్గొన్నారు.

పేదలు ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్

విశాలాంధ్ర-పెనుకొండ : నియోజకవర్గ కేంద్రం లో నిరుపేదలకు

ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ ద్వారా ఎంతోమంది పేదలు ఆకలి తీరుస్తున్న ఎన్టీఆర్ సర్కిల్ వద్ద 5రూపాయలకే ఆదివారం నాటికి153 వరోజులు భోజనం ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ మాధవ నాయుడు, సూర్య నారాయణ,శ్రీరాములు,ప్రసాద్, త్రివేంద్ర నాయుడు, మారుతి ప్రసాద్,బాబుల్ రెడ్డి,వాసుదేవరెడ్డి, బాలజీ నాయక్,రాము,రంగనాథ్,అశోక్,శ్రీనివాసులు, పాల్గొన్నారు.

పార్టీ నాయకులు హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర-కొత్తచెరువు: టిడిపి, వైసిపి నాయకులను ముందస్తుగానే ఆదివారం తెల్లవారు జామునే హౌస్ అరెస్ట్ చేసినట్టు సిఐ రాగిరి రామయ్య, ఎస్సై లింగన్న తెలిపారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పై మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆరోపణలు చేశారని వైసీపీ నాయకులు ఆదివారం ధర్నా చేయాలని పిలుపునిచ్చారు. అలాగే టిడిపి నాయకులు కూడా ధర్నా చేస్తామని ప్రకటించారు. దీనితో పోలీసులు ముందస్తుగా అపరమైన నాయకులను గృహనిర్బంధం చేసి పోలీస్ బందోబస్తు నిర్వహించారు. వైసీపీ మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీపీ భర్త రెడ్డప్ప రెడ్డి, జడ్పిటిసి భర్త మటన్ శంకర్, మేజర్ పంచాయతీ సర్పంచ్ భర్త నాగరాజు, వైసీపీ నాయకులు వాల్మీకి శంకర్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, ఇరు పార్టీ నాయకులను గృహనిర్బంధం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పట్టణంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.